గ్రామాల అభివృద్ధి చర్యలు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర-మాకవరపాలెం: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం రకాల చర్యలు తీసుకుంటుందని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు ఈ మేరకు బుధవారం మాకవరపాలెం మండలంలోని లచ్చన్నపాలెం, వజ్రగడ గ్రామాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పలువురు లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. లచ్చన్నపాలెంలో గ్రామపంచాయతీకి మంజూరు చేసిన చెత్త సేకరణ ట్రాక్టర్ ను స్థానిక టిడిపి నాయకులు పోతల రాంబాబుతో కలిసి ఆయన స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ సందరరేగా స్పీకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పోతల రామలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకట రమణ, మాజీ చైర్మన్ పోతల అప్పలనాయుడు, నర్సీపట్నం నియోజకవర్గ జనసేన కన్వీనర్ రాజాన వీరసూర్యచంద్ర, నర్సీపట్నం మాకవరపాలెం తహసీల్దార్ లు రామారావు, వెంకటరమణ, ఎంపీడీవో చాయాసుధ, మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు, అల్లు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పింఛన్ తో ఆర్థిక భరోసా- మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి

విశాలాంధ్ర సబ్బవరం: పేదలకు ఎన్టీఆర్ పింఛన్ పథకం ఆర్థిక భరోసాను ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజవర్గం టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. మండలంలోని అమ ృతపురం గ్రామంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఆయన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివ ృద్ధికి, ప్రజా సంక్షేమానికి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే మొగలిపురం లో గ్రామ సర్పంచ్ గండి అరుణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ చేశారు. అలాగే గణపతి నగర్ లో టిడిపి నేత రేసుపూడి రమణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. అలాగే చిన్న గొల్లలపాలెంలో పిఎసిఎస్ డైరెక్టర్ పల్లా తాతారావు ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కోరాడ శ్రీనివాసరావు, పల్లా తాతారావు, లెక్కల అప్పలనాయుడు, బొబ్బరి కన్నారావు, బలిరెడ్డి అప్పారావు, వెన్నెల నరేష్, అమ ృతపురం గ్రామం టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు తిలకించిన అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర-మాకవరపాలెం: మాకవరపాలెం మండలం వజ్రగడలో జరుగుతున్న విపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు తిలకించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా బుధవారం వజ్రగడ విచ్చేసిన ఆయన గ్రామంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను స్థానిక నాయకులతో కలిసి కాసేపు తిలకించారు. గొలుగొండ మండలం పాకలపాడు మరియు మాకవరపాలెం మండలం రామన్నపాలెం జట్ల మధ్య జరిగిన రెండవ లీగ్ మ్యాచ్‌లో విజేతగా నిలిచిన పాకలపాడు జట్టు అదుతే విజయం సాధించింది. మ్యాచులో ఆల్ రౌండ్ ప్రదర్శన కనబరిచిన శివకు స్పీకర్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందజేశారు. గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు లగుడు చంద్రశేఖర్, నియోజకవర్గ సమన్వయ కమిటీ నాయకులు తమరాన అప్పలనాయుడు, జిల్లా కార్యదర్శి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఆర్యభట్ట విధ్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-సబ్బవరం : విశాఖపట్నం జిల్లా స్థాయి పోలిటెక్నిక్ కలాశాలలు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా స్థానిక సబ్బవరం ఆర్యభట్ట పాలిటెక్నిక్ విధ్యార్థులు పలు క్రీడా పోటీల్లో ప్రతిభను కనపరిచినట్లు ప్రిన్సిపాల్ ఎన్. సుధీర్ బాబు తెలిపారు. జిల్లా స్థాయి వాలీబాల్ బాయ్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించారు, గర్ల్స్ విభాగంలో ద్వితీయ స్థానం, కో కో మరియు బ్యాడ్మింటెన్ లో త ృతీయ స్తానంలో మరియు 100 మేటర్స్ పరుగు పందెంలో ద్వితీయ స్థానం లోను నిలిచారని ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఈ సందరరేగా కళాశాలలో బుధవారం విధ్యార్థిని,విధ్యార్ధులను కలశాల చైర్మన్ సిహెచ్.మోహన్ దత్త నాయుడు అభినందిస్తూ రాష్ట్రస్తాయిలో మరింతగా ప్రతిభ కనపరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడి ప్రవీన్, వైస్ ప్రిన్సిపాల్ నరేష్, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒకరోజు ముందే పింఛన్ల పంపిణితో పింఛన్ దారుల్లో ఆనందం

విశాలాంధ్ర-రావికమతం : సామాజిక పింఛన్లను ఒకరోజు ముందు గా పంపిణి చేయడంతో ఆయా పింఛన్ దారుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం 5 గంటలు నుంచే పింఛన్ పంపిణి ప్రక్రియ మొదలైంది. మండలంలో అన్ని గ్రామాలలో కూటమి నాయకులు పింఛన్ ప్రక్రియను పరిశీలిం చారు.కొత్తకోటలో చోడవరం నియోజక వర్గం టిడిపి మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి గోవిందరావు పింఛన్లు పంపిణీ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 వ తేదీ నూతన సంత్సవరం కావడంతో పింఛన్ దారులు ఇబ్బంది పడకూడదనే సంకల్పం తో ఒక్క రోజు ముందు గానే పింఛన్లు పంపిణి కి శ్రీకారం చుట్టారని పేర్కొన్నా రు.కొత్తకోట లో గ్రామ నాయకులు వెళ్ళంకి ఈశ్వర రావు, కోట సత్యనారా యణ, ఉగ్గిన శ్రీను, టి. అర్జాపురంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండనాయుడు, చిన పాచిలలో మండల టీడీపి అధ్యక్షులు కోమటి శంకరరావు,మే డివాడలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి శివ తదితరులు పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర -యస్.రాయవరం: తిమ్మాపురం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పరిశీలించారు. గ్రామాల్లోని కొత్తగా మంజూరైన లబ్ధిదారులు ఇంటికెళ్లి స్వయంగా ఆమె వారితో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, డి ఆర్ డి ఎ పి డి సచిదేవి, తహసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో మీనా కుమారి, సర్పంచ్ కర్రీ సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొరుప్రోలు పిఎసిఎస్ చైర్పర్సన్ గుర్రం రామక ృష? తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెనుగొల్లు పంచాయతీ పరిధిలో సోమదేవపల్లి వద్ద కోతకు గురైన వరాహనది గట్టుతో పాటు మూలపాలెం గ్రోయిన్ పరిశీలించారు దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానిక రైతులు ఆమె ద ృష్టికి తీసుకురావడంతో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

కలెక్టర్ విజయక్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి (కలెక్టరేట్): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష?న్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ త్రైమాసిక సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో భాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల ధర్యాప్తు పూర్తిచేసి నిర్ధేశించిన సమయంలోపు చార్జిషీటు ధాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. రానున్న సమావేశం నాటికి నిర్ధేశించిన సమయంలోపు ఛార్జిషీటు ధాఖలు చేయని ఏ ఒక్క కేసు పెండింగ్ లో ఉండ కూడదన్నారు, కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్ లకు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మెలగాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని నర్సీపట్నం, అనకాపల్లి, నక్కపల్లి ఆర్డీవోలను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి రాయితీ రుణాలు సత్వరమే అందించడం జరుగుతోందని, వారికి మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకు తప్పనిసరిగా ఒకసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు విన్నవించిన సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 2025 ఏప్రిల్ నెల నుంచి డిసెంబర్ వరకు జిల్లాలో 34 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయాయ్యని. ఇందులో 31 కేసులకు సంబంధించి రూ. 54 లక్షల 50,000 వేల రూపాయలు పరిహారం మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన 3 కేసులకు సంబందించి పరిహారం మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ ఎల్ మోహన్ రావు మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నమ్మన్నారు. నిరి?త సమయంలో ఛార్జ్ షీట్లు వేసి బాధితులకు సత్వరమె న్యాయం జరిగేలా చూస్తామన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు సూచించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో డి.ఆర్.ఓ.,వై. సత్యన్నారాయణ రావు, అనకపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, నర్సీపట్నం,నక్కపల్లి ఆర్డీఓ వి వి రమణ, జిల్లా సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు బి.రామానందం, మంగవేణి, జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ స్పెషల్ పబ్లిక్ ప్రాసక్యూటర్ బి. మీనా, నర్సీపట్నం, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ లు, డి వి ఎం సి , ఎన్ జి ఓ కమిటీ సభ్యులు టి జయశ్రీ, ఎం. రాజు, బి. అప్పారావు, పి. రవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు, కర్షకులకు అండగా నిలిచేందుకు ఉద్యోగానికి రాజీనామా

- గోవాడ సుగర్స్ పరిరక్షణే ధ్యేయం

- గుర్తింపు సంఘం నాయకుడు భాస్కరరావు

విశాలాంధ్ర-చోడవరం: కార్మికులు, కర్షకులకు అండగా నిలిచెందుకు,.... గోవాడ సుగర్స్ పరిరక్షణకు ఉద్యోగానికి రాజీనామా చేసి, పోరాడుతున్నట్లు గుర్తిం పు యూనియన్ నాయకుడు కె. వి. వి. ఎస్.భాస్కరరా వు బుధ వారం ఓ ప్రకటనలో మీడియాకు తెలియజేశారు. కార్మికులు, కర్షకులకు న్యాయం జరిపేందుకు, ఫ్యాక్టరీ తిరిగి క్రషింగ్ ప్రారంభించాలి అంటే పెద్ద మొత్తం లో ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం పొందాల్సి ఉంది అని తెలిపారు. నెమ్మది పోరాటాలు చేస్తే, ప్రభుత్వం స్పందించే అవకాశం కనపడలేదని, భయం లేకుండా ముందుకు వచ్చే వ్యక్తులతో, ... సంఘాలతో పోరాటం చేయాల్సిన సమయం ఏర్పడిందని తెలియజేశారు. ఈ ప్రయత్నం కోసం .... పూర్తి స్థాయిలో రైతులతో కలిసి, కొన్ని రాజకీయ పార్టీల నేతలకు వ్యతిరేకంగా, మరి కొంత మంది మంచివారు సహకారం తో పని చేయడం కోసం ... 1986 నుండి చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి,... పోరాటంలో దిగినట్లు తెలిపారు. కార్మికులు, కర్షకులు బకాయిలు చెల్లింపులు, రిటైర్ అయిన కార్మికులు గ్రాడ్యుటీ బకాయిలు, ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ముందు ఉండి ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నట్లు తెలియజేశారు. చోడవరం, మాడుగుల ప్రాంతంలో ఉన్న ఏకైక ఫ్యాక్టరీని కాపాడుకునే ప్రయత్నం కోసం .... ఉద్యోగాన్ని ఫణంగా పెట్టి, రాజీనామా చేసనని తెలియజేశారు. కొంత మంది ప్రచారం దుష్ప్రచారం చేస్తూ ఆనందపడుతున్నట్టు మాత్రం కాదని తెలియపరచారు. నా అభిమానులకు 24 గంటలు అందుబాటులోనే ఉంటూ, కార్మిక సమస్యల మీద నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటానని తెలిపారు.

కృష్ణపాలెంలో నూతన సంవత్సరం వేడుకలు

- ఎమ్మెల్యే సుందరపు సహకారంతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తా....

- టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కశిరెడ్డి ప్రసాద్..

విశాలాంధ్ర-రాంబిల్లి : నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి మండలంలోని క ృపంపాలెం గ్రామాల్లో న్యాయవాది, గ్రామ మాజీ సర్పంచ్. టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కశిరెడ్డి ప్రసాద్ ఆధ్వ ర్యంలో గ్రామ యువకులు నూతన సంవత్సర వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన పలువురు గ్రామ నాయకులు, యువకులు, చిన్నపిల్లలుతో కలిసి కేక్ను కట్చేసి నూతన సంవత్సంను ఆహ్వానించారు. ఈ సందరరేగా ప్రసా ది మాట్లాడుతూ యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ సహకారంతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి, ప్రజ సంక్షేమానికి ఎమ్మెల్యే విజయకుమార్ అన్నివిధాల అండగా ఉంటున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి పథకాలను అర్హులైన పేదలందరికి చేరువ చేయడం జరిగిందన్నారు. నూతన సవత్సరంలో ఎమ్మెల్యే విజయకుమార్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు. అభివ ృద్ధి, సంక్షేమమే ధ్యేంగా సుభీక్ష పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే విజయకుమార్ న్ను ప్రజలు మరింతగా ఆదరించి, ఆశీర్వదిం చాలని ప్రసాద్ గ్రామస్తులను కోరారు. ఈ సందరరేగా నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఒకరి కొకరు కేక్ను తినిపించు కుంటూ ఉల్లాసంగా సంబరాన్ని జరుపుకున్నారు. కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులకు స్వీట్లు పంచి పెట్టారు.. ఈ కార్యక్రమ లు పలువురు గ్రామపెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కీలకం కానున్న అడ్డురోడ్డు రెవిన్యూ డివిజన్ : కలెక్టర్ విజయకృష్ణన్

తిమ్మాపురం సచివాలయంలో తాత్కాలికంగా ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు

విశాలాంధ్ర-యస్.రాయవరం : రాష్ట్రంలోని ఏ రెవెన్యూ డివిజన్ కి లేని విధంగా అడ్డు రోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం కీలకంగా ఉంటాదని జిల్లా కలెక్టర్ విజయ క ృష?న్ అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపురం సచివాలయం వద్ద అడ్డు రోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయమును ఆమె ప్రారంభించారు ఈ సందరరేగా మాట్లాడుతూ ...పారిశ్రామికంగా ఎంతో అభివ ృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో రెవెన్యూ డివిజనల్ రావడానికి కీలక పాత్ర రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత దని పేర్కొన్నారు. ఇప్పటికే ఇప్పటికే ఈ డివిజన్లోని నాలుగు మండలాల్లో అనేక పరిశ్రమలు ఏర్పడి ఉన్నాయని భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉండడం లక్షలాదిమందికి ఉపాధి కలుగుతాదని ఆశాభావం వ్యక్తం చేశారు .డివిజన్ కార్యాలయం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మంత్రివర్గ ఉప సంఘానికి, డివిజన్ కార్యాలయం కు తిమ్మాపురం గ్రామ సచివాలయం ఇచ్చినందుకు సర్పంచ్ కర్రీ సత్యనారాయణ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామక ృష? మాట్లాడుతూ ...కూటమి ప్రభుత్వము వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర అభివ ృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో క ృషి చేస్తున్నారన్నారు .స్థానిక శాసన సభ్యురాలు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత నియోజకవర్గ అభివ ృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే స్టీల్ ప్లాంట్ ,మందుల పరిశ్రమలు, బొమ్మలు పరిశ్రమ ఏర్పాటుతోపాటు రెవిన్యూ డివిజన్ రావడం ఎంతో శుభ పరిణామాన్ని ఆయన అన్నారు. పరిశ్రమలకు సహకరించే భూముల రైతులకు ఉపాధి కల్పనకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ పోలీస్ కానిస్టేబుల్ నియామకం తో పాటు సంక్షేమ అభివ ృద్ధి సమ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఆర్డిఓ కార్యాలయంలోని కేటాయించిన ఛాంబర్ లో ఆర్డీవో గా వివి రమణ బాధ్యతలు స్వీకరించారు. వారిని కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే రామకృష్ణస్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఎంపీపీ వెంకటలక్ష్మి ,జడ్పిటిసి కాకర దేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, నియోజవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,మాజీ ఎంపీపీ వై వినోద్ రాజు ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, పిఎసిఎస్ చైర్పర్సన్ గుర్రం రామకృష్ణ ,రెడ్డి పవన్ కుమార్, కొప్పిశెట్టి బుజ్జి ,టిడిపి నాయకులు వెంకటరాజు, పుట్టాసుధాకర్,మాజీ సర్పంచ్ అద్దేపల్లి నూకినాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు ,జనసేన పార్టీ నాయకులు సేనాపతి బాబురావు, పప్పల శివ ,బిజెపి నాయకులు జోగినాయుడు ,డివిజన్ పరిధిలో తహసిల్దార్లు వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పోలీస్ స్టేషన్ పనులు

పరిశీలించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో బుధవారం మోడల్ పోలీస్ స్టేషన్ పనులను టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందరరేగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత క ృషితో నిర్మించబోయే నక్కపల్లి సర్కిల్ మోడల్ పోలీస్ స్టేషన్ పనులను పరిశీలించడం జరిగిందని రానున్న రోజులలో ఈ ప్రాంతం అభివ ృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో క ృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అడ్డరోడ్ జంక్షన్ రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సన్నీ బాబు టిడిపి నాయకులు గింజలా లక్ష్మణరావు పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు కె వి సత్యనారాయణ కక్కిరాల సురేష్ వెలగా శ్రీను తదితరులున్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన కూటమి నాయకులు



విశాలాంధ్ర -నర్సీపట్నం రూరల్ : చెట్టుపల్లి గ్రామంలో భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన కూటమి నాయకులు. శాసనసభాధిపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు కొత్తగా మంజూరైన జీవిత భాగస్వామ్య పింఛన్లను సర్పంచ్ నాగరత్నం సూరిబాబు , ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి పంపిణీ చేశారు. స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మెగా డీఎస్సీ 15,941 టీచర్ పోస్టులు భర్తీ , 6200 కానిస్టేబుల్ పోస్టులు , పల్లె పండుగ ద్వారా గ్రామాలలో అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కో-ఆపరేటివ్ డైరెక్టర్ కలిమి సత్తిబాబు, టిడిపి సీనియర్ నాయకులు రాజన్న పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన సిఆర్పి కి సన్మానం చేసిన వడ్డాది పీఏసీఎస్ అధ్యక్షులు దొండ నరేష్

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలం సి అర్ పి గా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన రేజేటి అనంత కుమార్ కు బుధవారం వడ్డాది లో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డాది పిఎసిఎస్ చైర్మన్ దొండా నరేష్, టిడిపి సీనియర్ నాయకులు దొండా రమేష్, వడ్డాది టిడిపి ఉపాధ్యక్షులు ముత్యాల సూరిబాబు, అక్కిరెడ్డి కనక రాజు మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు.

జాతీయ స్థాయి చెస్ పోటీలో శ్రవ్యశ్రీ ప్రతిభ

విశాలాంధ్ర-ఎస్.రాయవరం: ఈ నెల 27 తేది నుంచి అస్సాం రాష్ట్రం గౌహతి లో జరిగిన 14వ జాతీయ స్కూల్ చెస్ చాంపీయన్షిఫ్ పోటీలో అండర్ 15 బాలిక విభాగంలో శ్రవ్యశ్రీ భీమరశెట్టి రెండోవ స్థానంలో నిలిచింది.ప్రసుత్తం ఈ బాలిక అడ్డురోడ్డు విశ్వశాంతి స్కూల్‌లో 9వ తరగతి చదువుతుంది. త్వరలో జరిగే ఆసియా చెస్ పోటీలనకు ఎంపిక అయినట్లు తండ్రి యుగంధర్ తెలిపారు. ఈ ప్రతిభపట్ల పలువురు అభినందించారు.

చింతలపాలెం వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే బండారు శంకుస్థాపన



విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలోని గరిసింగి పంచాయతి శివారు చింతలపాలెం గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి బుధవారం శంకుస్థాపన చేశారు. జల జీవన్ మిషన్ ద్వారా రూ.25 లక్షల నిధులతో ఈ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాలైన చింతలపాలెం సహా నాలుగు గ్రామాల ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందుబాటులోకి రానుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముందుగా తెనుగుపూడి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్‌లు అందజేశారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా వల్ల వ ృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు ఆర్థిక ఊరట కలుగుతోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా తాను క ృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పర్యటించిన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి. కుమార్, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, డి.దేముడునాయుడు, జనసేన మండల అధ్యక్షుడు గొర్రెపోటు రామూర్తి నాయుడు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు అవుగడ్డ సత్యవేణి (నాయుడమ్మ), అవుగడ్డ రామూర్తి నాయుడు, శరకాన సూర్యనారాయణ, పెంటకోట అప్పలనాయుడు, కోమార బాబురావు, గర్రెడ్డి కొండలరావు (జీకె), ఎంపీడీఓ ఎం.వి.సువర? రాజు, ఆర్డబ్ల్యూఎస్ చంద్రశేఖర్, ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ తేజ, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు

విశాలాంధ్ర-చోడవరం: వృద్ధులు, పేదలకు ఆసరాగా నిలిచే ఎన్టీఆర్ ప్రభుత్వ పింఛన్లను ఒకరోజు ముందుగానే స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని మైచర్లపాలెం గజపతినగరం తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని ఎమ్మెల్యే పింఛన్లను పంపిణీ చేశారు. స్థానిక బానయ్య కోనేరు తదితర ప్రాంతాల్లో టిడిపి యువనేత నకురు కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో ఆంజనేయులు మైచర్లపాలెం మాజీ సర్పంచ్ బూరె.కనక నరసింహం (బుజ్జి), ధర్మశెట్టి వాసు, బూరె నాగేశ్వరరావు (బాలు), ధర్మిశెట్టి అబ్బాయి, మైచర్ల కనకా రావు, గోపి, అచ్చన్న దొర మాజీ జడ్పిటిసి తనిశెట్టి మత్సరాజు, రామునాయుడు, ఈశ్వరరావు, వేగి మాలినాయుడు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ..

విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తే రౌడీషీడ్ ఓపెన్ చేస్తారా ?

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.పణీంద్ర కుమార్

విశాలాంధ్ర-అనకాపల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆందోళన చేస్తున్న ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీసీడ్ ఓపెన్ చేయడాన్ని ఖండిస్తూ ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు బి.బాబ్జీ , జి ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులుతోడి నేడు విశాఖపట్నంలో ఐదుగురు విద్యార్థి యువజన నాయకులపైన రౌడీషీట్ ఓపెన్ చేయడాన్ని ఖండించారు. తక్షణమే ఓపెన్ చేసిన రౌడీషీట్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం జైజు సంస్థతోచేసుకునన ఒప్పందాన్ని రద్దుచేయాలని ఆందోళన చేసిన నాయకులపైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగింది. నేడు రెండు సంవత్సరాల తద్వారా పాత కేసులు అన్నీ తోడి విద్యార్థి యువజన నాయకులపైన విశాఖలో రౌడీషీట్ ఓపెన్ చేశారని మండిపడ్డారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వం విద్యార్థి యువజన నాయకులపైన తప్పుడు కేసులు బనాయిస్తుంది. మన ప్రభుత్వం అధికారంలో వస్తేనే పెట్టేటటువంటి కేసులు తొలగిస్తామని అనేక సభలలో సమావేశాలలో ముఖ్యమంత్రి తనయుడు , మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు యువజనులకు ఉపాధ్యాయులకు కార్మికులకు ఉద్యమాలు చేస్తున్న అనేక సంఘాలకు హామీ ఇచ్చారు. నేడు అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరైతే తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారో వాళ్ళను అణచివేయాలని ప్రభు త్వాన్ని ఈ రాష్ట్రంలో ప్రశ్నించుటటువంటి వారు ఎవరూ ఉండకూడదు నేటటువంటి నెవంతో రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని, ఒక హిట్లర్ పరిపా లనను తలపిస్తూ రౌడీషీట్లు పీడీయాక్టు ఓపెన్ చేసేఉద్యమాలను అణచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు. దేశ చరిత్రలో విద్యార్థులతో పెట్టుకున్నటువంటి ప్రభుత్వాలు ఏవీ కూడా నిలిచిన దాఖలాలు లేవని చంద్రబాబూ.... విద్యార్థులతో పెట్టుకుంటున్నావు మేమేమీ మర్డర్లు, మానబంఘాలు చేయలేదు. విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్న కార్మికులపైన మీ ప్రభుత్వం రౌడీషీట్ ఓపెన్ చేస్తున్నారు. విశాఖపట్నంలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన రౌడీషీట్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్, అఖిల్, రమేష్, కళ్యాణి పూజ తదితులు పాల్గొన్నారు.